# అందమైన కథ



అవసరాల రామకృష్ణారావు

ప్రియమైన రమా

ఊరెళ్ళున్నవాడితో ఎదురుగుండా నాలుగుముక్కలూ చెప్పకోలేక చాటభారతంలా ఈ ఉత్తరం ఏమిటని విసుక్కోకు. వ్రాతకీ వాచాలతకీ వందమైళ్ళదూరముంది మరి. ఒక మీటింగుకు వెళ్లామనుకో యిష్టమున్నా లేకపోయినా ఉపన్యాసమంతా వినాలి. అదే ఒకపుస్తకం చదివామనుకో మనకు కావలసిన పేజీలే చదువుకొని మిగిలినవి వదిలెయ్యవచ్చు అందుకనే ఉపన్యాసం ముగిసిన తరువాత శ్రోతలు కొట్టిన చప్పట్లు ఉపన్యాసం బాగుందని కొట్టినవో ఉపన్యాసం యిప్పటికైనా అయిపోయిందని సంతోషంతో కొట్టినవో పోల్చుకోడం కష్టం. విమర్శలను దేనికదిపద్ధతిలో అమర్చి కాగితంమీద చెప్పినట్లు కబుర్లలో చెప్పలేం. సరే, ఇదే ఓ ఉపన్యాసంలా అనిపిస్తుందేమో యిక అసలు సంగతికి వస్తాలే.

కిందటి శనివారం మధ్యాహ్నం మీ యింటికొచ్చాను, జ్ఞాపకముందా? మీ పెద్దాసు రవణ తమ్ముడికి అన్నమ్ముద్ద పెడుతున్నప్పుడిచ్చిన రూపాయి బిళ్ళ౦చి లాక్కొని మార్నింగ్ షో మేటనీ చూసి సాయంకాలం బితుకు బితుకుమని పెరటి దారిని యింట్లోకి వస్తుంటే వాడివీపు అనే సైజిమీద చింతావారి అమ్మాయి చేత పాట్యం చేయించావు జ్ఞాపకముందా? మీ అబ్బాయి సీనురూ అంచినట్లు ఏడుస్తుంటే మీ ఆవిడ నీమీద ఖస్సుమని ఎగిరి అక్కరాల్నీ బుజ్జగించి లోపలికి తీసుకెళ్ళి పాలగుండా పంచదారా కలిపిపెట్టింది. నేనూ ఆవిడతో లోపలికివెళ్ళి కుడిచెయ్యి అరచెయ్యి జాపి 'ఏమండీ, నాక్కూడా కొంచెం పెడతారా?' అని అడిగేను. ఆవిడ సిగ్గుపడి అటు తిరిగిపోతే నువ్వొక్కడికి వచ్చి 'ఆ! అలాగే పెడుతుంది, పెడుతుంది. దానికిముందు నాచేత హూనం చేయించుకోవాలిగా! అబ్బాయిగారికి పాపం నాలుగు వేళ్లూ నోట్లోకివెళ్ళే పదుపాయం లేక చిగురిల్లి మీద మనసయింది కాబోలు' అన్నావు. 'అదికాదురా మనోహరమైన ఆ మాతృప్రేమ చూసి ముగ్ధుణ్నయాను' అన్నాను నేను 'ఊహకో అంతేదో' అని నీ సమాధానం.

అక్కడికది అలా వదిలెయ్య. మరోచోట మరోమాట. నువ్వు ఏదోపనుండి బ్యాంకుకు రమ్మంటే మనిద్దరం బయలుదేరాము. నన్ను రీడింగురూం మేడమీద హాల్లో వదలి నువ్వు బ్యాంకుకు వెళ్ళేవ, చాలా ఆలస్యమయిందని ఏ జంటుమీద విసుక్కుంటూ గంటన్నరకి వచ్చావ్. గొడుగైనా లేదనీ చినుకుల్లో తడిసిపోయాననీ విసుక్కున్నావ్. నేను కిటికీ దగ్గర నిలబడి బయటకి చూస్తున్నాను నన్ను రెండుమూడుసార్లు పిలిచినా పలకలేదని తరువాత చెప్పేవ్. 'గంటనుంచి యిక్కడే ఉన్నాను కదల బుద్ధికాలేదు' అన్నాను. ఏముంది ఆక్కడ? పచ్చని వెచ్చని సూర్యకిరణాలూ, చక్కని సన్నని వాన చినుకులూ, కిందనున్న మోకాలులోతు నీటిలో ఒంటిమీద బట్టయినా లేని పసిపిల్లలు 'ఎంచక్కా వానచుక్కా చుట్టాలింటాలే' అని పాడుతూ ఆడుకుంటున్నారు. 'ఒరే నీ తన్మయత్వం తగలడ, నిన్నిక్కడ ఆ వేళంగానుంచే... అంత ఆనందించడానికేముందిరా అందులో? పోనీ నువ్వుకూడా ఆ బురదలోకి దిగి గంతులేకపోయావా?' అన్నావ్ నువ్వు ఒళ్ళుమండి. 'అంత అదృష్టమా?' అని అతి సీరియస్‌గా అన్న నన్ను చూసి ఆశ్చర్యపోయి 'పంతో పిచ్చాంగేనోయ్, యీపాటికి యింటికి తగులడు' అన్నావు నువ్వు.

ఇలాంటి సంఘటనలు యీ పదిహేను రోజులై నీమధ్యా నామధ్యా జరిగినవీ నువ్వు ఆశ్చర్యంతో గుర్తించినవి యిలా రాసుకుపోతే దస్తా పదణాలు అమ్మే యీరోజుల్లో ఏ పనికూపాయిలో మళ్ళీ నీదగ్గరే అప్పు చేసుకోవాలి. మొన్న బీచిలో అలా నడిచి నడిచి యిసుకతిన్నెలమీద కూర్చొని నాతో అన్నావు. 'ఒరేయ్ జరిగింది చెప్పకపోతే ఒదిలేది లేదు' 'రెండు రోజుల్లో రాసి యిస్తాను' అన్నాను. ఈ వేళ నా ఆఫీసుకి శెలవు పెట్టి జ్వరమొచ్చిందని వంక పెట్టి గది లోపల తాళంవేసుకొని తలుపు కిటికీ వేసుకొని లాంతరు వెలుగులో నీకీ రాస్తున్నాను. నా మనసు లోంచి యిదెప్పటికీ మరలిపోదు. కాని దేనికయినా ఒక రూపం ఉండాలి గదా. అదేయిది ఇదంతా ఉపోద్ఘాతం ఇక వృత్తాంతం విను:

ఉద్యోగం చూసిపెట్టే మామగారూ ఊరికే వండిపెట్టే మామ్మగారూ యిలాంటివి కావాలనుకోడం దురాశేకావచ్చు. భార్యను

అందరికీ
ఒక్కటే....






**COSMICA**
**TALCUM POWDER**

## కాస్మికా
### టాల్కమ్ పౌడరు

కుటుంబాని కంతకూ మంచిదైన కాస్మికా టాల్కమ్ పౌడరునే యిక మీరు ఎల్లప్పుడూ వాడండి. అతి కోమలమైన చర్మానికికూడా ఎంతో ప్రియమైనది 'కాస్మికా' వర్చస్సును ప్రకాశవంతంగాచేస్తుంది. అంతేకాక ఉదయకాలపు స్వచ్ఛతను సాయంకాలంవరకు అలాగే ఉంచుతుంది.

కాస్మికా-చర్మసౌందర్యానికి ఒక కానుక

3 సైజులలో లభించును.
పెద్దది
చిన్నది
అనేక వాసనలలో
డోమ్‌వైట్ &
పింక్

కాస్మికా కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-1.
ఆంధ్ర రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: M/s. స్వతంత్ర ఏజెన్సీస్, విజయవాడ-2.



## మీరు తెలుసుకోవడం మంచిది




దాంపత్య సుఖాలు అనుభవించుచుకూడ, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకొనడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు కనిపెట్టిన నవీనమైన 21 మార్గాలు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భంరాకుండా చేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు, అవసరమైన చాల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 8-50. పోసు ఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 88, పీటర్సు రోడ్డు, మద్రాసు-14కు ఉత్తరం వ్రాస్తే మీకుకూడ ఒక పుస్తకం వి. పి. ద్వారా పంపబడును


# అందమైన కథ

పురిటికైనా తీసికెళ్ళే అత్తగారులు. నెలకొక సారైనా యింటిల్లిపాదీ సినిమాకెళ్ళే ఆస్తి పాస్తులూ...యిలాంటి కనీసమైన కోరికలు కోరడం అత్యాశ అనిపించుకోదుగా! నేనూ అందరిలాగా ఉప్పూ పులుసూ తింటున్న వాడినే. ఐదడుగుల అరంగుళాల ఎత్తు, నూటముప్ఫై పౌన్ల బరువూ నాకూ ఉన్నాయి. సహజమైన తెలివి తేటలలో సాటివారికి నేనెప్పుడూ వెనకబడలేదు. బియ్యే డిగ్రీ అనే అచ్చు యూనివర్సిటీ నాకు వేసింది. అందరూ అర్రులు చాచే అదృష్టాన్ని ఆశించడంలో ప్రత్యేకించి నా ఒక్కడి తప్పూ ఏమీ లేదు. తెలిసి నేనెవ్వరికి ఏ అపకారమూ చెయ్యలేదు. మరి నాకెందుకీ శిక్ష? ఆరేళ్లై గుమాస్తాగిరీ వెలిగిస్తున్నా నా జీతం నూట యిరవై ఎందుకు దాటకపోవాలి? మంచం దిగని తల్లి, ఓపిక లేని భార్యా నన్నెందుకు వేధించాలి? ఇంటినిండా పిల్లలూ, పెళ్ళికాని చెల్లెలూ నన్నెందుకు బాధించాలి? దుర్భరమైన దారిద్ర్యమూ, దుస్సహమైన దౌర్భాగ్యమూ నాకు ఆనందించే వారంటే అసూయా, కలవారంటే కసీ నేర్పేయి. భరించలేని నా దుఃఖాలు బలహీనుల పాత బాటకే పొమ్మని సలహా చెప్పేయి.

అవాళ...అవాళసలు నా ఒంట్లో ఏం బాగులేదు, ఏమిటో చాలా చికాగ్గా ఉంది. దానిమీద మా ఆఫీసరు చచ్చే చీవాట్లు పెట్టేడు. దారిలో మా యింటతను కనిపించి రెణ్ణెల్ల అద్దె యివ్వలేదని నలుగురిని పోగుచేసి నానా మాటలూ అని నా ప్రాణం సగం తీసేశాడు. మనసూ శరీరం అతిగా అలసిపోయి విశ్రాంతికోసం తహతహలాడుతూ ఆ మధ్యాన్నం మూడింటికి యిల్లు చేరుకున్నాను. దూరంనుంచే మా అమ్మ జానకి గొంతుకలు వినిపిస్తున్నాయి. మా పెద్దాడు గబ గబా పరిగెత్తుకొచ్చి నాన్నా, నాన్నా బామ్మా అమ్మా పొద్దుట్నుంచీ దెబ్బలాడుకొంటున్నారు. అమ్మేమో అత్తని తిట్టింది. ఒక్కటే ఏడుపు. బామ్మా అత్తా యింక మనింట్లో ఉండరట. ఉండమని నువ్వైనా చెప్పు నాన్నా' అని చెయ్యి పట్టుకు లాగేడు. నాకు భగ్గుమండింది. నా ఒళ్ళు నాకు తెలియలేదు. నలుగురూ నన్ను అడ్డే వరకూ వాణ్ణి బాదుతూనే ఉన్నాను.

'కట్టుకున్న దాన్ని కట్టా ఖాయిదాల్లో పెట్టుకోలేక నోరెరగని గుంట వెధవని గొడ్డుని బాదినట్టు బాదుకుంటావట్రా? నీకేమైనా మొగసిరి మిగిలి ఉంటే దాని కింత గడ్డ పెట్టు' అంది మా అమ్మ.

'చూశారా, చూశారా, నేను పల్లెత్తు మాటయినా అన్నానా? ఇంకా ఊరుకుంటా రేమిటండీ...నన్ను యిన్ని మాటలన్నాక

యింకా మీకు ఊరుకో బుద్ధి ఎలాగయిందండీ? ఆ పని చేతని నాతకొట్టడానికి చేతులొస్తాయి గాని యీ కొట్టుక్కుని...' అని జానకి అనబోతూంటే మా చెల్లాయి అడ్డొచ్చింది.

'...నోరుముయ్యి వదినా...మరీ చిన్నంతరం పెద్దంతరం లేకుండా పోతోంది. ఏంరా అన్నయ్యా అన్నీ వింటూ అలా ఊరుకుంటావేంరా? అమ్మని అలా అంటూంటే నీకు చీమకుట్టినట్టయినా లేదేంరా? దిక్కూ దివాణంలేక నీ పంచ చేరినంత మాత్రాన మాలో సిగ్గూ అభిమానమూ చావలేదురా! నీ ప్రతాపం అంతా చూపించడానికి ఆ గుంట నాగమ్మ ఒక్కతే నా దొరికింది?...'

ఇలా ఉన్నాయి...గదిలోకి వెళ్ళి రెండు తలుపులూ వేసేసుకున్నా వాళ్ళ గోల వినబడుతూనే ఉంది. పక్క మీద పడుకుని రెండు తలగడాలు పెట్టుకున్నా. బుర్ర గిర్రున తిరుగుతూనే ఉంది. చెవుల్లో రెండు వేళ్ళూ పెట్టుకున్నా మావాడి మూలుగు వినబడుతూనే ఉంది.

ఇంట్లో ఉండే బుద్ధి పుట్టలేదు. తలుపు గడియ తీసుకొని యివతలికి పరిగెత్తుకొచ్చాను. 'ఎక్కడికి?' అన్నారు. 'ఎక్కడికో' అన్నాను. ఎవ్వరూ అడ్డులేదు. నేనెక్కడికీ పోలేనని వాళ్ళకి తెలుసు. నేను నమ్ముకున్న నీతులే నాకు సంకెళ్ళు వేశాయని వాళ్ళకి తెలుసు. తెలుసు తెలుసు నాకూ తెలుసు. దిద్దుకోలేని తప్పుకి తప్పుకోలేని శిక్ష ఎలా వేస్తారో నాకూ తెలుసు. పోతాను. మరి రానిచోటుకే మళ్ళీ వచ్చినచోటుకే పోతాను. ఎక్కడికో కాదు. ఎన్నిన్ని ఎక్కడైన ఏకమౌతాయో అక్కడికే పోతాను. సముద్రంలో పడతాను. చస్తాను. అంతే. ఈ నిశ్చయానికి తిరుగులేదు, ఉండబోదు. ఎవరయిన కాలేజీపిల్లలొంచి సముద్రం వైపుపిలయినంత గబగబ నడుస్తున్నాను.

ఆ వీధిలో యించుమించు మధ్యకి వచ్చే సరికి పసుప్పచ్చని మేడ కనిపించింది. అప్రయత్నంగా నువ్వు జ్ఞాపకం వచ్చావు. 'ఒరే, కాలేజీ వీధిలో రామకోవిల యివతల పోస్టు డొక్కన్న పసుప్పచ్చని మేడుంది అందులో మేమిద్దరం కాపురం ఉంటున్నాం. వచ్చేటప్పుడు తప్పక రావాలి' అన్న నీమాటలు జ్ఞాపకానికి వచ్చేయి. నాకింక ప్రపంచంలో ఎవరయినా మిగులుతే అది నువ్వే. నిన్నొకమారు చూసి మరీ చద్దామనిపించింది. మీ మేడమీదకు వచ్చాను, నువ్వు కేంపుకి వెళ్ళేవుట, లేవు. మీ ఆవిడ పిల్లల్ని తీసుకుని మేనికి వెళ్ళిందిట, లేదు. ఆ డాబామీద కుర్చీ ఉంటే దానిమీద చతికిలపడి ముందుకి చూశాను. రఘూ నేనేం చూశానో ఆ తరువాత నామనస్సుకి కలిగిన అనుభవం ఏమిటో

## బహుమతి పొందిన కార్టూన్


"ఎవరది వెనక్కి కూర్చో!"

చిత్రం: వై. లక్ష్మణరావు, మద్రాసు.

మాటలలో వర్ణించగలనని నాకే నమ్మకం లేదు. అయినా ప్రయత్నిస్తాను. చూశాను. కళ్ళు ఒక్కసారి నలుపుకొని మళ్ళీ చూశాను. విప్పారిన కళ్ళతో మళ్ళీ మళ్ళీ చూశాను.

నేను చూసింది ఏమిటంటావా? ఎన్నోసార్లు యథాలాపంగా బీచికి వచ్చినా అంత ఎత్తునుంచి అంత ఏకాగ్రతతో అంతసేపు సముద్రాన్ని చూడలేదు. ఎంతబాగుందని! నాకెన్ని లోతులు దొరికేయని!!

విశాలమైన దృష్టితో అపారమైన కృషితో గంభీరమైన శ్రమతో విధాత నిర్మించిన కమనీయ కృత్యం. తెల్లంచుల నల్లని పరికిణీ కట్టుకొని ప్రకృతి సుందరి నిరంతరం చేసే రమణీయ నృత్యం. హృదయమున్న ప్రతివాళ్ళని ఉత్తేజితులాగించే కమనీయ దృశ్యం. ఓహ్! అద్భుతసాగరం!!

నిప్పు లేకపోతే కుంపటి ఆరిపోతుంది. నీళ్ళు లేకపోతే చెరువు ఎండిపోతుంది. సుఖజీవన సంఘర్షణలో నలిగిపోతే నశించిపోడానికి మధురమైన మానవత అంత రసహీనమైనదా? కాదు, కాకూడదు. నాలోని సౌందర్య పిపాసి లేచి కూచున్నాడు. 'తియ్ నీ జీవిత పుస్తకంలో నవకపేజీలు తియ్' అన్నాడు. పేజీలు తిప్పుతూంటే నా కళ్ళమ్మట నీళ్ళు కారేయి.

నేను పసితనంలో చదువుతున్నప్పుడు ఓ నాడు మైనంతో తేలుబొమ్మనిచేసి గోడమీద పెడితే నిజం తేలు అనుకొని మా మేనమామ గోడుగుతో బాదేడు! మా అమ్మ మామిడిపళ్ళరసం తీసి తాండ్రకోసం నేలబీకుపూసి ఎండలో పెడితే కాకులు రాకుండా నేనొక మట్టికాకిని చేసి అక్కడ పెట్టే వాణ్ణి మా వీధిలో ఎవరింట్లో పెళ్ళయినా రంగుకాగితాల తోరణాలు నేనే కట్టేవాణ్ణి. మొన్న మొన్నటివరకు మా కాలేజీలో వేసే

# ★ అందమైన కథ ★

డామాలకన్నిటి మేకప్ నేనే. ఊళ్లో ఏ ఎగ్జిబిషను జరిగినా ఉత్తినే సుంద్రంగా అక్షరాలు రాసిపెట్టేది నేనే. ఏమైంది ఆ సౌందర్యారాధన? 'ఏమీ అవలేదు..' 'అనుభవించు ... ఆనందించు' అంది కొర బాల జవరాలు. మళ్లీ మరింత తన్మయత్వంతో అటు చూశాను. ఎంత తేజస్సని!

ముసుగులోని రాకుమారి వయసులోని రంపులూ, కన్నెపిల్ల మనసులోని కోర్కెలన్ని రంగులూ, అమ్మ కొంగు చాటునున్న పాప కనుల కాంతులూ ... తలిస్తే సాగరంలో ఎన్ని ఎన్ని దొరుకుతాయని! రఘూ! పాల పొంగుల నా మనస్సు రంగు రంగుల ఇంద్ర ధనుస్సు అయింది. ఆకాశం వైపు నా రెండుచేతులూ ఎత్తి జోహారు చేశాను. 'ప్రభూ! నువ్వు సృష్టించిన ప్రతి జీవికీ ఆనందించే అధికారం ఉంది. సర్వగుణ కేంద్రమూ, సర్వోత్కృష్టమూ అయిన ఈ మానవజన్మ మహాద్భాగ్యం కాద నేఅధికారం ఎవరికుంది? బీరజాజిపువ్వులా చిరుపాప నవ్వులా విల్లివిరిసిపోయే మానవ జీవన జ్యోతిని ఆర్పేఅధికారంఎవరికుంది? ప్రభూ, నన్ను క్షమించు. నీ సౌందర్యం వదిలి నేనెక్కడికి వెళ్లగలను? నీ కోసమే బతుకుతాను. అందరిలోనూ నీ చక్కదనమే వెదుకుతాను.'

అంతే. ఒకరిగురించి నా భావాలకి జీవమూ నా అంచనాకి అందమూ అప్పుడే ఏర్పడ్డాయి. ఆకారంలో గాని అందంలో గాని ఈ ప్రపంచమే గురివింద గింజలా అందరికీ అనిపించవచ్చు. కాని నిలువెల్లా మెరసిపోయే అరుణకాంతుల్ని కాదని మూలనున్న నలినాన్ని వెదకడం ఏం న్యాయం? పరిస్థితులకి బానిసలయి బ్రతుకుతూ బాధపడుతూ ఎదుటివాళ్లలో అవే లోపాల్ని సహించలేకపోవడం ఏం ధర్మం? మనుషుల తప్పుల్ని క్షమించడం కంటె మనోహరమైంది ఉందా? ఇలాంటి తియ్యని ఊహాలతో ప్రతిది 'గుడ్ సెన్స్'లో తీసుకోవాలనే ఉద్దేశంతో నేను నూ వాళ్ళతో ప్రయోగం చేసి సరమార్గాన్ని సాధించాను. కష్టానికి నష్టానికి ఓర్పుతో లేనంత బాధ వస్తే యిక్కడికే అప్పుడప్పుడు వచ్చి యీ సుందర దృశ్యం నీడలో సేదదార్పు అందుకునే వాణ్ణి. జీవించడం ఎందుకో జీవనమాధురి అంటే ఏమిటో నాకిప్పుడిప్పుడే తెలుస్తోంది రఘూ! ఇంకొకర్ని సుఖపెట్టడానికి చిన్న చిన్న కష్టాలు పడి నేను పెద్ద పెద్ద ఫలితాలే సాధించాను.

గట్టిగా టిఫిన్ చేస్తే మనకి ఒకరూపాయి కూడా చాలదు. ఆ రూపాయే నేనేం చేశానో తెలుసా? జానకికి యిష్టమైన పాతిక సంపెంగ పువ్వులూ, చెల్లాయికి రెండు జతల రబ్బరు గాజాలూ అమ్మకి అర సంపు ఉప్పు చెక్కలూ మిగిలిన డబ్బుతో పిల్లలకి నాలుగు స్ప్రింగు బిళ్ళల పాకెట్లూ తీసుకెళ్ళను. వాళ్ళ ఆనందానికి మూల్యం ఎంతని!

రఘూ, ఆత్మహత్యలకి దారితీసే ఆపన్నుల్ని ప్రశ్నించే నిండుతనం కూడా యిప్పుడు నాకొచ్చింది సుమా! పరిక్షలో ఫెలయి రైలు క్రింద బుఱ్ఱ పెట్టే తమ్ముడూ! ఒక్కసారి తలెత్తి ఆకాశం వైపు చూడు. తారు మబ్బులు ఒకటేనా? వాటి చుట్టూ జలతారు అంచులు లేవా? మొగాడి మోసానికి సర్వస్వం సమర్పించి ఉరి తీసుకుని ఊపిరి తీసుకుందామని చెట్టుకింద చేరిన చెల్లాయీ! ఒక్కమారుపక్కకి తిరిగిచూడు. ఏమిటమ్మా నువ్వు చూస్తున్నది? ఎండిపోయిన చెట్టు తొఱ్ఱ ఒకటేనా? అందులో ఆకుపచ్చని రామచిలక లేదా? ★

(ఆకాశవాణి, విజయవాడ సౌజన్యంతో)





అతి త్వరగా 'స్టార్ట్' అగుటకు ఎల్లప్పుడూ సిద్ధం

మీరు "సెల్ఫ్ స్టార్టర్"ను యెన్నిమార్లు ఉపయోగించినా కూడా, మీరు వాడే సిల్వర్ ఎక్సైడ్ యెల్లప్పుడు బరువు లాగుతుంది. మీ సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ యెక్కువ కాలం ఉపయోగించేట్లుగా అధిక కాలము మనగల ప్రత్యేక మైక్రోఫోరస్ ప్లాస్టిక్ పోర్విక్ సెపరేటర్లు, త్వరగా అరగని సిబి 95 అలాయ్ ప్లేట్లు కలిసి తయారైంది.

ఇంకా విశేషమేమంటే—

కారుటకు వీలుగాని, ఆఘాతాల తట్టుకోగల బలమైన రబ్బరు కంటెయినరుగలదు.

IS 395

అడిగి తీసికోండి

సిల్వర్ ఎక్సైడ్

మిగతవి ఆగినా ఇది సాగిపోతూంటుంది.



క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్. EBSC-35

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజంట్లు: జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2. బ్రాంచిలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికిందరాబాదు.